క్లుప్తంగా

టీడీపీ మాజీ ఎంపీటీసీ వైఎస్సార్ సీపీలో చేరిక



టీడీపీ ఎంపీటీసీ మొగిలప్పను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

పలమనేరు: మండలంలోని కరిడిమొడుగుకు చెందిన టీడీపీ మాజీ ఎంపీటీసీ సభ్యుడు మొగిలప్ప వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆయనకు పార్టీ కండువాను కప్పి ఎమ్మెల్యే ఆహ్వానించారు.

జగనన్న స్టిక్కర్లను ముట్టుకోవద్దు

- మా ఇళ్లకు జగనన్న స్టిక్కర్లు ఉంటే మీకేంటి అని నిలదీస్తున్న ప్రజలు
- 'విజిల్'యాప్‌కు ఫిర్యాదుతో టీడీపీ నేతల శునకానందం



తన ఇంటి ముందు స్టిక్కర్ అంటిస్తున్న ఓ యువతి

పలమనేరు: నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గృహాలకు వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులు తమ ఇళ్లు, ఇళ్ల ముందు సీఎం జగన్ మోహన్‌రెడ్డి స్టిక్కర్లను అభిమానంకొద్దీ అంటించుకున్నారు. ఇప్పుడు జగన్ చిత్రంలో స్టిక్కర్స్ ఉన్న ఇళ్లను చూసిన టీడీపీ నాయకులు రగిలిపోతున్నారు. ఇంటి యజమానులు ఇళ్ల వద్ద లేనపుడు వాటిని విజిల్ యాప్‌లో పెట్టి శునకానందం పొందుతున్నారు. యాప్‌లో పెట్టడంతో పంచాయతీల రెవెన్యూ సిబ్బంది ఇళ్లవద్దకు వచ్చి సీఎం ముఖచిత్రంతో ఉన్న స్టిక్కర్లను తొలగించేందుకు యత్నిస్తుండడంతో ప్రజలు ఆక్షేపిస్తున్నారు. తమ ఇంటి ముందు మేం ఎవరి ఫోటో వేసుకుంటే మీకెందుకు? అని ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఎన్నికల సిబ్బంది వెనుదిరిగారు. నియోజకవర్గంలోని గంగవరం మండలంలో తాజాగా ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. కొందరు తమ ఇళ్ల ముందున్న స్టిక్కర్లను తాము లేనప్పుడు తొలగించినా మళ్లీ వారు వాటిని అంటించుకుంటున్నారు. దీంతో ఆ గ్రామాలకు చెందిన టీడీపీ వారు లో..లోపల కుతకుతమని ఉడికిపోతున్నారు!

వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం..



ఓగు పంచాయతీలో నాయకుల ప్రచారం

వి.కోట: మండలంలోని ఓగు పంచాయతీలో అమరనాథ్, సురేష్, హర్షప్ప, మోహన్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం చేశారు. ఫ్యాను గుర్తుపై బటన్లు నొక్కి ఓట్లేయాలని కోరారు. చంద్రబాబు బూటకపు హామీలను నమ్మరాదని విజ్ఞప్తి చేశారు.



పలమనేరులో..

విద్యార్థిని చదువుకు ఆర్థిక సాయం



కళాశాల యాజమాన్యానికి నగదు అందజేస్తున్న ఉపాధ్యాయులు

బంగారుపాళెం: విద్యార్థిని ఉన్నత విద్యకు గురువారం మండల ఉపాధ్యాయులు ఆర్థిక సాయం అందజేశారు. తిమ్మోజుపల్లెకు చెందిన సీఆర్‌పీ సుధాకర్‌శెట్టి గత నెల అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన కుమారై తేజశ్రీ పలమనేరు మదర్‌థెరిసా కళాశాలలో ఎంసీఏ చదువుతోంది. ఉన్నత చదువు ఆగిపోకుండా మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయుల అవసరమైన రూ.75 వేల ఫీజును కళాశాల యాజమాన్యానికి అందజేశారు.

మహిళలకు కుట్టు మెషిన్లు పంపిణీ

చిత్తూరు రూరల్(కాణిపాకం): చిత్తూరులో గురువారం జోయలుకాస్ ఆధ్వర్యంలో ఉచితంగా 25 మందికి కుట్టుమెషిన్లు వితరణ చేశారు. డామియన్ కాన్వెంట్, జోయలుకాస్ ఫౌండేషన్ కలిసి సీఎంఎస్ఎస్ఎస్ సహకారంతో 6నెలల పాటు టైలరింగ్‌పై ఉచితంగా శిక్షణ ఇచ్చారు. సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. మహిళ ఆర్థికాభివృద్ధి కోసం జోయలుకాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టైలరింగ్‌పై శిక్షణ ఇస్తున్నామని మేనేజర్ సనీష్ తెలిపారు. కార్యక్రమంలో సీఎంఎస్ఎస్ఎస్ డైరెక్టర్ మనోహర్, మేరీస్, మేరి తదితరులు పాల్గొన్నారు.

బాబు హామీలు నమ్మితే నెత్తిన గుడ్డే!

- 2014లో ఇచ్చిన హామీలు గాలికొదిలిన వైనం
- డూప్లికేట్ ఏటీఎం కార్డులను ఇచ్చి ఓటర్లకు కుచ్చుటోపీ
- 2019 ఎన్నికల్లో మొత్తం 600 హామీలు హుష్‌కాకి
- పథకాలు కాపీ కొట్టి ప్రకటించిన 2024 ఎన్నికల మేనిఫెస్టో
- తొలి ప్రయారిటీగా ప్రకటించిన పింఛన్ల హామీ చివరికి లిస్ట్‌లో లాస్ట్!

పలమనేరు: ఐదేళ్లకోసారి ఎన్నికలకు ముందు ఆచరణ సాధ్యం కాని హామీలను గుప్పించడం ఆపై వాటిని అటకెక్కించడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని సాక్షాత్తు ఆయన పార్టీ నేతలు చెబుతున్నారు. మేనిఫెస్టోలో వందలాది హామీలు గుప్పించినా, ఇప్పుడు సూపర్ సిక్స్‌లిచ్చినా బాబు మాటను నమ్మమని జనం కూడా తేల్చి చెబుతున్నారు. వైఎస్సార్‌సీపీ ఇచ్చిన హామీలను 99 నెరవేర్చి జనంలో నమ్మకం, విశ్వసనీయతకు ప్రతీకగా నిలిస్తే, వంచన, దగాకు బాబు మేనిఫెస్టోలు నిలుస్తున్నాయని ఎన్నికల అనుభవాలు చెప్పకనే చెబుతున్నాయి.

అప్పట్లో మైనారిటీలకు మోసం చేశారు

నియోజకవర్గంలో 26వేలమంది దాకా మైనారిటీ ఓటర్లున్నారు. వారికి రూ.5లక్షల వరకూ వడ్డీ లేని రుణాలిస్తామని, డ్వాక్రా రుణాలు పూర్తిగా మాఫీ చేస్తామని నెరవేర్చలేదు. పక్కా ఇళ్ల పేరిట కూడా వంచించారు. మళ్లీ 2019 ఎన్నికల్లో మహిళలను పసుపు-కుంకుమ పేరిట మోసం చేశారు.

జగన్ మాటిస్తే జనాలకు నమ్మకం

2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99 శాతం హామీలను అధికారంలోకి వచ్చాన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చి మేనిఫెస్టోకు సరికొత్త భాష్యం చెప్పారు. ప్రభుత్వ పథకాల అమలకు క్యాలెండర్‌ను ఏర్పాటు చేసి ఆ తేదీల మేరకు వాటిని విడుదల చేస్తూ రికార్డు సృష్టించారు.

2014 ఎన్నికల్లో చూస్తే..



పలమనేరు నియోజకవర్గానికి సంబంధించి 2014 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ ఇచ్చిన హామీల్లో ఏవీ అమలుకు నోచుకోలేదు. అప్పటి ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా సుభాష్ చంద్రబోస్ వైఎస్సార్ సీపీ నుంచి అమరనాథరెడ్డి(ప్రస్తుతం టీడీపీ) తలపడ్డారు. అమరనాథరెడ్డి గెలిచారు. ఆపై టీడీపీలోకి జంప్ అయి మంత్రి పదవిని దక్కించుకున్నారు. ఆ ఎన్నికలప్పుడు టీడీపీ నాయకులు కరపత్రాల సాక్షిగా జనానికిచ్చిన హామీలను గాలికొదిలేశారు. డీకేటీ భూములను సెటిల్‌మెంట్ పట్టాలుగా మార్చుతామని, వ్యవసాయాన్ని ఉపాధి హామీకి అనుసంధానం చేస్తామని, రైతులకు అన్ని రకాల రుణాలు పూర్తిగా మాఫీ చేస్తామని ఊదరగొట్టారు. అన్నింటికీ ఎగనామం పెట్టారు. మహిళలకు నగదు బదిలీ కార్డులంటూ ప్లాస్టిక్ కార్డులను పంపిణీ చేసి కుచ్చుటోపీ పెట్టారు.

2019లో ఎన్నికల్లో..



2019 ఎన్నికల్లో అయితే ఏకంగా 600 వరకూ హామీలతో ఊదరగొట్టారు. అప్పటికే హామీలతో ఎలా వంచించారో ప్రజలు గ్రహించారు. 2019 ఎన్నికల్లో మాజీ మంత్రి అమరాథ రెడ్డి టీడీపీ అభ్యర్థిగా బరిలోకి దిగారు. వైఎస్సార్‌సీపీ నుంచి బరిలో దిగిన ఏమాత్రం రాజకీయ అనుభవం లేని యువకుడు వెంకటేగౌడ మాజీ మంత్రిపై 33వేల ఓట్ల మెజారిటీతో భారీ విజయాన్ని అందుకున్నారు.

2024 కోసం భవిష్యత్తుకు గ్యారెంటీ పేరిట..



వందలాది హామీలిచ్చినా జనం నమ్మకపోవడం, ఇదే సమయంలో వైఎస్సార్‌సీపీ నవరత్నాలను విజయవంతంగా అమలు చేసింది. దీన్ని కాపీ కొట్టి ఇప్పుడు కేవలం ఆరు పథకాలతో సూపర్‌సిక్స్ పేరిట మీ భవిష్యత్తుకు గ్యారెంటీ పేరిట మళ్లీ ఓటర్లకు గాలం వేశారు.

చంద్రబాబు తప్పుడు హామీలకు నేనే సాక్షి



2014 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా నేను పలమనేరులో పాటీచేసి ఓడిపోయా. ఆ ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన హామీలను జనం నమ్మలేదు కాబట్టే నేను ఓటమి చెందాల్సి వచ్చింది. కేవలం ఎన్నికల్లో ఓటర్లను మభ్య పెట్టేందుకే చంద్రబాబు అలివిగాని హామీలిస్తుంటారు. చంద్రబాబును నమ్మి టీడీపీ ఆవిర్భావం నుంచి ఉన్న నన్నే మోసం చేశాడు. ఇక ప్రజలను మోసం చేయడం ఆయన కో లెక్కా?

–సుభాష్ చంద్రబోస్, పలమనేరు

ఇంటికి కిలో బంగారం ఇస్తామన్నా జనం నమ్మరు



హామీలిస్తూ జనాన్ని ఏమార్చుతున్నారనే గత ఎన్నికల్లో టీడీపీని జనం ఓడించారు. ఇప్పుడు మళ్లీ భవిష్యత్తుకు గ్యారెంటీ పేరిట హామీలిచ్చారు. జగన్ సంక్షేమ పథకాలను కొనసాగిస్తే ఏపీ శ్రీలంక అవుతుందని ఊదరగొట్టారు. టీడీపీ ఒకవేళ గెలిస్తే..చంద్రబాబు హామీలను నెరవేర్చితే ఉద్యోగ, ఉపాధ్యాయులకు నెలకు కాదు కదా ఏడాదికోసారి కూడా జీతాలు రావు.

–సోమచంద్రారెడ్డి, జిల్లా మేధావుల ఫోరం అధ్యక్షులు

జగనన్నకు తోడుగా నిలుద్దాం



గుండిశెట్టిపల్లె ప్రచారం చేస్తున్న దుర్గ, పార్టీ నాయకులు

- ఎన్నికల ప్రచారంలో భరత్ దంపతులు
- గుండిశెట్లిపల్లెలో జోరుగా ఇంటింటా ప్రచారం

శాంతిపురం: సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లగా వివక్షలేని పాలన అందించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఓటర్లు తోడుగా నిలవాలని ఎమ్మెల్సీ భరత్, ఆయన సతీమణి దుర్గ కోరారు. గుండిశెట్టిపల్లెలో గురువారం వారు ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటా కరపత్ర ప్రచారం చేశారు. ఎమ్మెల్యే, ఎంపీ ఓట్లను ఫ్యాను గుర్తుకే వేయాలని కోరారు. గత ఐదేళ్లలో వివిధ పథకాల ద్వారా ప్రతి ఇంటికీ లక్షల రూపాయల లబ్ధి కలిగిందని వివరించారు. 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను సీఎం అమలు చేస్తే 2014లో చంద్రబాబు ఇచ్చిన హామీలను ఏమి చేశారో గుర్తు చేసుకోవాలని కోరారు. వచ్చే ఐదేళ్లలో పాలారు ప్రాజెక్టును, ముద్దనపల్లె వద్ద రిజర్వాయర్‌ను నిర్మించి మండలంలో నీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. పోటీ యుగంలో యువతకు సులువుగా ఉద్యోగాలు దక్కేలా నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణమూర్తి, విజయకుమార్, ప్రభాకర్‌రెడ్డి, మహేంద్రరెడ్డి, అయ్యప్పరెడ్డి, సురేష్‌రెడ్డి, అశ్వతబాబు, బిల్‌గేట్స్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే పింఛను రావాలంటే..!



మండిపేట కోటూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ



టైలర్ల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

- ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ అభ్యర్థన

పలమనేరు: మళ్లీ మీ ఇంటి వద్దకే వలంటీర్లు వచ్చి మీరు ఏ ఇబ్బంది లేకుండా పింఛన్లు పొందాలంటే ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జగనన్న పాలనను తెచ్చుకోవాలని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ కోరారు. మండలంలోని మండిపేట కోటూరులో గురువారం ఆయన స్థానిక నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం చేశారు. చంద్రబాబు హామీలు నమ్మితే మళ్లీ జన్మభూమి కమిటీలు మీ జీవితాలతో చెలగాటమాడుతాయని హెచ్చరించారు. జగనన్న పేదలకు డీకేటీ భూములను పట్టాభూములుగా చేస్తారేగానీ వాటిని తీసుకునేవారు కాదని, లాండ్ టైట్లింగ్‌పై టీడీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మరాదని విజ్ఞప్తి చేశారు. జనంలో జగన్‌కు ఆదరణ పెరిగిపోయిందని, ఇక తమకు ఇవే చివరి ఎన్నికలనే ఓటమి భయంతో ప్రజలను ఎలాగైనా మోసం చేయాలని చంద్రబాబు తన వద్దనున్న అన్ని దుష్ప్రచార అస్త్రాలను ప్రయోగిస్తున్నారని విమర్శించారు. మన బతుకులు బాగుపడాలంటే మళ్లీ జగనన్న పాలనను తెచ్చుకోవాలని కోరారు. ఫ్యాను గుర్తుపై ఓట్లేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా రెడ్డెప్పను గెలిపించాలని కోరారు. ప్రచారంలో మండల పార్టీ కన్వీనర్ బాలాజీనాయుడు, వైస్ ఎంపీపీ జయశ్రీ, రాష్ట్ర కార్యదర్శి రంగన్న, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, ఎంపీటీసీ రమేష్ పాల్గొన్నారు.

దర్జీలను దర్జాగా చేసింది వైఎస్సార్‌సీపీనే

పలమనేరు: రెడీమేడ్ దుస్తుల కారణంగా కుదేలవుతున్న దర్జీలు జగనన్న పాలనలో దర్జాగా ఉన్నారంటే దానికి కారణం వైఎస్సార్‌సీపీ పాలనేనని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ పేర్కొన్నారు. పట్టణంలో స్థానిక టైలర్లు గురువారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్యే మాట్లాడారు. జగనన్న చేదోడు ద్వారా టైలర్లకు అండగా నిలిచింది కేవలం జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే నన్నారు. మీకోసం ఇన్నిసార్లు బటన్ నొక్కిన జగనన్న కోసం మీరంతా ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా రెడ్డెప్పకు ఫ్యాను గుర్తుపై బటన్లు నొక్కి ఓట్లేయాలని కోరారు. చంద్రబాబు బూటకపు హామీలను నమ్మరాదని విజ్ఞప్తి చేశారు. టైలర్లు కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తేగా, మళ్లీ జగనన్న ప్రభుత్వం వచ్చాక పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పట్టణంలోని జైభారత్ టైలర్ల సంఘ నేతలు పాల్గొన్నారు.

బీజేపీతో ముస్లిం రిజర్వేషన్లకు ముప్పు



సమావేశంలో మాట్లాడుతున్న నేతలు

సదుం: బీజేపీతో ముస్లిం రిజర్వేషన్లకు ముప్పు పొంచి ఉందని మండల అంజుమన్ కమిటీ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో గురువారం వారు మాట్లాడారు. దివంగత నేత వైఎస్సార్ మైనారిటీలకు కల్పించిన 4 శాతం రిజర్వేషన్‌తో పలు కుటుంబాలు పొందాయన్నారు. ప్రస్తుతం ఆ రిజర్వేషన్లను బీజేపీ కూటమి తొలగించే ప్రయత్నంలో ఉందని, దీని ద్వారా నష్టం చేకూరుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కూటమిలో సభ్యులైన బీజేపీ, టీడీపీ, జనసేన అభ్యర్థులకు ఎక్కడా మద్దతు పలకరాదని విజ్ఞప్తి చేశారు. ముస్లింల అభ్యున్నతి కోసం ఈనెల 13న జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ పుంగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రసూల్ సాహెబ్, ఖాజాపీర్, సయ్యద్ బాషా, కాలేషా, ఖమ్రుద్దీన్, మస్తాన్, మహ్మదాలి, షబ్బీర్, అంజాద్, సయ్యద్ బాషా, మునాఫ్, రేగల్ రోడ్డు మస్తాన్ పాల్గొన్నారు.

అంతటా ఫ్యాను జోరు



వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థిస్తున్న పావనీగౌడ

వి.కోట: రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాను గాలి బాగా వీస్తోందని, ఈ పర్యాయం కూడా అధికారంలోకి రావడం తథ్యమని ఎమ్మెల్యే వెంకటేగౌడ సతీమణి పావనీగౌడ ధీమా వ్యక్తం చేశారు. గురువారం ఆమె మండలంలోని చింతమాకుపల్లె పంచాయతీలో ఎన్నికల ప్రచారం చేశారు. ప్రతి ఇంటింటికీ వెళ్లి మేనిఫెస్టో, పార్టీ కరపత్రాలతో ఓటర్లను అభ్యర్థించారు. ఫ్యాను గుర్తుకు రెండుసార్లు బటన్ నొక్కి ఎమ్మెల్యేగా తన భర్తను, ఎంపీగా రెడ్డెప్పను గెలిపించాలని కోరారు. తన భర్త నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ యువరాజు, సింగిల్‌విండో చైర్మన్ గోపిరెడ్డి, నాయకులు సుధాకర్‌రెడ్డి, పంచాయతీ నాయకులు, కార్యకర్తలు, మహిళానేతలు పాల్గొన్నారు.

కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధి పరుగు

- ప్రత్యేకంగా రూ.66 కోట్లు మంజూరు
- తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత
- మూడు దశాబ్దాల రైల్వే గేటు సమస్య పరిష్కారం
- రెండుచోట్ల రైల్వే అండర్ బ్రిడ్జిల నిర్మాణం
- దీర్ఘకాలిక సమస్య రైల్వే స్థలంలో రోడ్డు పరిష్కారం



నూతనంగా నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జి

కుప్పం: గ్రామ పంచాయతీగా ఉన్న కుప్పంను ప్రస్తుత ప్రభుత్వం 2020లో మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేయడంతో అభివృద్ధి పరుగులు తీస్తోంది. ప్రధానంగా తీవ్ర తాగునీటి ఎద్దడికి శాశ్వత పరిష్కారం చూపింది. ఇదే గత ప్రభుత్వం మున్సిపాలిటీ చేయడం వృధా అని అని ప్రజల ఆకాంక్షలకు తూట్లు పొడిచింది.

రూ 5 కోట్లతో మున్సిపాలిటీ పాలన భవనాల నిర్మాణం

మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్‌కావడంతో పాలనకు భవనాల సమస్య ఉత్పన్నమైంది. దీంతో ప్రభుత్వం రూ. 5 కోట్లు ప్రత్యేక నిధులు కేటాయించడంతో భవన నిర్మాణాలు పూర్తి చేశారు. గత నెలలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా వీటిని ప్రారంభించారు. ఎన్నికల అనంతరం నూతన భవనాల నుంచి పరిపాలన మొదలు పెట్టేందుకు అధికారులు సమాయత్తమవుతున్నారు.

రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం

పట్టణంలో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించాలని మూడు దశాబ్దాలుగా నలుగుతున్న సమస్యను ప్రస్తుత ప్రభుత్వం పరిష్కరించింది. పట్టణ నడిబొడ్డున్న ఉన్న గేటును శాశ్వతంగా మూసివేయాలని 1995లో రైల్వే శాఖ అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసింది. అప్పటి నుంచి 2004 వరకు అధికారంలో ఉన్న ప్రభుత్వం దీనిని పట్టించులేదు. అనంతరం 2006లో దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి దృష్టికి స్థానిక నేతలు తీసుకెళ్లడంతో ఆయన స్పందించారు. రైల్వే అధికారులను సమన్వయం చేసుకుని పనులు చేపట్టాలని స్థానిక ఆర్‌అండ్‌బీ అధికారులను ఆయన ఆదేశించారు. అయితే ఆయన మరణాంతరం రైల్వే అండర్ బ్రిడ్జి పనులు ఆగిపోయాయి. అనంతరం అధికారంలోకి వచ్చిన టీడీపీ దీనిని పట్టించుకులేదు. మళ్లీ 2019 అధికారంలోకి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడం, చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప రైల్వే బోర్డు మెంబర్ కావడంతో బ్రిడ్జి పనులకు శ్రీకారం చుట్టారు. రైల్వే శాఖ చిన్న పాటి అభ్యంతరాలు తెలిపినా వాటిని పరిష్కరించారు. దీంతో పట్టణంలోని రైల్వేగేటు వద్ద, డీకే పల్లె రైల్వే గేటు వద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయించారు.

ఏళ్లనాటి రోడ్డు సమస్య పరిష్కారం

రైల్వే స్టేషన్‌కు అనుకుని ఉన్న కొత్తపేట వాసులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న రోడ్డు సమస్య కూడా ప్రస్తుత ప్రభుత్వం పరిష్కరించింది. ఈ రోడ్డు కొత్తపేట వాసులకే కాకుండా కుప్పం మండలం పడమర, దక్షిణ దిశగా ఉన్న సుమారు 50 గ్రామాల ప్రజలకు రాకపోకలకు కీలకం. అయితే రహదారి గుంతలమయమై, కంకర తేలి, వాహనాలు సైతం వెళ్లలేని దుస్థితికి చేరిందని ప్రజలు ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్ దృష్టికి స్థానికులు తీసుకుని వచ్చారు. దీనిపై స్పందించి మున్సిపల్ నిధులతో రోడ్డు రూపురేఖలు మార్చేశారు. రైల్వేకు సంబంధించిన స్థలం కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉందని, దీంట్లో ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయరాదని ప్రతిపక్షనేతలు కొర్రీలు వేసే ప్రయత్నం చేసినా ప్రజల ఆకాంక్షల్ని నెరవేర్చారు.

రూ.15 లక్షలతో చెరువు కట్టపై ఫెన్సింగ్

పట్టణ ముఖద్వారంలోని కుప్పం చెరువు కట్ట మీద వాకింగ్‌కు ఎక్కువ మంది ప్రజలు వెళ్లేవారు. చెరువులోకి అదుపు తప్పి పడిపోకుండా ఉండేందుకు మున్సిపల్ పాలకవర్గం చెరువు చుట్టూ రూ.15లక్షలతో ఫెన్సింగ్ నిర్మించింది. ఎలాంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చేసింది.

దాహార్తి సమస్యలకు శాశ్వత పరిష్కారం



పుష్కలంగా సరఫరా అవుతున్న తాగునీరు

కుప్పం మున్సిపాలిటీగా అవతరించే నాటికి తాగునీటి సమస్య ప్రధానంగా ఉండేది. తొలిసారి చైర్మన్ అయిన డాక్టర్ సుధీర్ దీనిపై దృష్టి సారించారు. డీకే పల్లె చెరువు నుంచి పైపులతో పట్టణానికి నీటి సరఫరా చేయడం బదులు ప్రతి వార్డులో కొత్తగా బోర్లు వేసి ఇంటింటికీ నీటి కనెక్షన్లు ఇవ్వాలని నిర్ణయించారు. రెండు నెలల్లోనే ప్రతి వార్డులో బోర్లు వేసేందుకు శ్రీకారం చుట్టారు. ఇళ్లకు నీటి కనెక్షన్ సౌకర్యం లేని ప్రాంతాల్లో కొళాయిలు విరివిగా ఏర్పాటు చేశారు. దీంతో దాహార్తి సమస్యలు పరిష్కారమయ్యాయి.

కుప్పం మున్సిపాలిటీ సమాచారం	
వార్డులు	: 25
ప్రభుత్వం మంజూరు నిధులు :	రూ.66 కోట్లు
మున్సిపాలిటీ జనరల్ ఫండ్స్	: రూ 2 కోట్లు
మురుగునీటి కాలువ నిర్మాణం :	15 కిలోమీటర్లు రూ4.5 కోట్లు
సీసీ రోడ్లు :	రూ.7 కోట్లతో 16 కిలోమీటర్లు
పైపులైన్లు :	రూ.2 కోట్లతో 16 కిలోమీటర్లు
నూతనంగా వేసిన బోర్లు :	రూ2 కోట్లతో 20
మున్సిపాలిటీ పాలన భవన నిర్మాణం :	రూ.5 కోట్లు

అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం



కుప్పం పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ అయ్యాక ప్రస్తుత ప్రభుత్వం రూ 66 కోట్లు నిధులు మంజూరు చేసింది.. దీంతో కొన్నేళ్లుగా పరిష్కారం కాని సమస్యలను పరిష్కరించాం. తాగునీటి సమస్య పూర్తిగా నివారించాం. ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. అవసరమైన ప్రాంతాల్లో సీసీ రోడ్లు, తాగునీటి పైపులైను వేశాం. మురుగునీటి కాలువలు నిర్మించాం.

–డాక్టర్ సుధీర్, మున్సిపల్ చైర్మన్, కుప్పం



కొత్తగా వేసిన సిమెంట్ రోడ్డు

క్లుప్తంగా

విద్యార్థి చదువుకు ఆర్థిక సాయం



కళాశాల యాజమాన్యానికి నగదు అందజేస్తున్న ఉపాధ్యాయులు

బంగారుపాళెం: విద్యార్థి ఉన్నత విద్యకు గురువారం మండల ఉపాధ్యాయులు ఆర్థిక సాయం అందజేశారు. తిమ్మోజుపల్లెకు చెందిన సీఆర్పీ సుధాకరశెట్టి గత నెల అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన కుమార్తె తేజశ్రీ పలమనేరు మదర్‌థెరిసా కళాశాలలో ఎంసీఏ చదువుతోంది. ఉన్నత చదువు ఆగిపోకుండా మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయుల అవసరమైన రూ.75 వేల ఫీజును కళాశాల యాజమాన్యానికి అందజేశారు.

సదుంలో కేంద్ర బలగాలు



కవాతు నిర్వహిస్తున్న సీఆర్‌ఎఫ్ బృందం

సదుం: ఎన్నికల విధుల కోసం సీఐఎస్‌ఎఫ్ కమాండర్ డీకే.మిశ్రా ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు మండలానికి చేరుకున్నట్టు సీఐ కృష్ణారెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో సీఆర్‌పీఎఫ్ బృందం గురువారం కవాతు నిర్వహించింది. నిర్భయంగా ఓటర్లు పోలింగ్‌లో పాల్గొనాలని సీఐ సూచించారు. ఏఎస్‌ఐ వందన పాల్గొన్నారు.

ఐరన్ మాత్రలు తప్పక వాడాలి

తవణంపల్లె: గర్భవతులు ఐరన్ మాత్రలు తప్పక వాడాలని తవణంపల్లె వైద్యాధికారి డాక్టర్ మోహన్‌వేలు తెలిపారు. గురువారం తెల్లగుండ్లపల్లెలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మోహన్‌వేలు పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అదేవిధంగా మల్లకుంట గ్రామంలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ వినయ్‌కుమార్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.

జగనన్న స్టిక్కర్లను ముట్టుకోవద్దు

పలమనేరు: నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గృహాలకు వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులు తమ ఇళ్లు, ఇళ్ల ముందు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి స్టిక్కర్లను అభిమానం కొద్దీ అంటించుకున్నారు. ఇప్పుడు జగన్ చిత్రంలో స్టిక్కర్స్ ఉన్న ఇళ్లను చూసిన టీడీపీ నాయకులు రగిలిపోతున్నారు. ఇంటి యజమానులు ఇళ్ల వద్ద లేనప్పుడు వాటిని విజిల్ యాప్‌లో పెట్టి శునకానందం పొందుతున్నారు. యాప్‌లో పెట్టడంతో పంచాయతీల రెవెన్యూ సిబ్బంది ఇళ్లవద్దకు వచ్చి సీఎం ముఖచిత్రంతో ఉన్న స్టిక్కర్లను తొలగించేందుకు యత్నిస్తుండడంతో ప్రజలు ఆక్షేపిస్తున్నారు. తమ ఇంటి ముందు మేం ఎవరి ఫోటో వేసుకుంటే మీకెందుకు? అని ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఎన్నికల సిబ్బంది వెనుదిరిగారు. నియోజకవర్గంలోని గంగవరం మండలంలో తాజాగా ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. కొందరు తమ ఇళ్ల ముందున్న స్టిక్కర్లను తాము లేనప్పుడు తొలగించినా మళ్లీ వారు వాటిని అంటించుకుంటున్నారు. దీంతో ఆ గ్రామాలకు చెందిన టీడీపీ వారు లో..లోపల కుతకుతమని ఉడికిపోతున్నారు!

నేను ఎమ్మెల్యే అయితే.. పూతలపట్టును ఆదర్శంగా తీర్చిదిద్దుతా!

- నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా
- వైఎస్సార్‌సీపీ గెలుపు పక్కా.. భారీ మెజారిటీయే లక్ష్యం



సునీల్‌కుమార్

కాణిపాకం: పూతలపట్టు ప్రజలు జగనన్న అడుగులో అడుగువేస్తున్నారు. ఏ ఊరికెళ్లినా వైఎస్సార్‌సీపీకి బ్రహ్మరథం పడుతున్నారు. 2014లో జగనన్న ఆశీస్సులతో ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలుపొందాను. అప్పట్లో చంద్రబాబు, జన్మభూమి కమిటీ సభ్యులు నన్ను రాజకీయ శత్రువులా చూశారు. టీడీపీ చేస్తున్న అవినీతిపై నిలదీస్తూ..అభివృద్ధికి తనవంతు కృషి చేశాను. కచ్చితంగా ఈ సారి కూడా వైఎస్సార్‌సీపీకి భారీ మెజారిటీ ఖాయ మని పూతలపట్టు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్‌కుమార్ తన అభిప్రాయాలను సాక్షి ఇంటర్వ్యూలో పంచుకున్నారు.

ప్రశ్న: రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల స్పందన?

జవాబు: జగనన్న సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో మరెక్కడా లేవు. ప్రతి ఇంటికి ఏదో ఒక పథకం ద్వారా లబ్ధి జరిగింది. తలుపు తట్టి వలంటీర్లు ఇంటికే పథకాలు పంచిపెట్టారు. పార్టీలు, కులమతాలకు అతీతంగా అందజేశారు. లబ్ధి పొందిన వారంతా జగనన్నను ఆదరిస్తున్నారు. స్పందన బాగుంది.

ప్రశ్న: ప్రచారం ఎలా జరుగుతోంది?

జవాబు: జగనన్న సంక్షేమం, అభివృద్ధి ప్రజల్లో స్పష్టం కనిపిస్తోంది. ఏ పల్లెకు వెళ్లినా మహిళాలోకం బ్రహ్మరథం పడుతోంది. ప్రజలందరూ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. అందుకే నాయకులు, కార్యకర్తలు కూడా ధైర్యంగా ప్రజల్లోకి వెళుతున్నారు. ఓటు వేస్తామని భరోసా ఇస్తున్నారు. కొన్ని చోట్ల ఊళ్లకు ఊళ్లే ఏకగ్రీవంగా తీర్మానాలు చేశాయి. ప్రచారంలో దూసుకుపోతున్నాం.

ప్రశ్న: గెలిస్తే ఏం చేస్తారు.?

జవాబు: పూతలపట్టు నియోజకవర్గం కరువు ప్రాంతం. అడపాదడపా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈనేపథ్యంలో నీటిని ఒడిసిపట్టేలా ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మించేలా ప్రణాళిక ఉంది. మండలానికి ఒకటి చొప్పున్న మినీ ప్రాజెక్టులు నిర్మించాలని ప్లాన్ చేస్తున్నాను. ఏదైనా.. సరే రైతులకు ఉపయోగపడేలా చేస్తాను. నియోజకవర్గంలో మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా చూస్తాను. ప్రభుత్వం తరఫున కూడా పండ్ల గుజ్జు పరిశ్రమ తీసుకొస్తాను. నియోజవర్గానికి ఐటీ హబ్‌ను తీసుకొచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా.

ప్రశ్న: మీ లక్ష్యం?

జవాబు: నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్నదే నాలక్ష్యం. దానికి తగిన ప్రణాళిక నా వద్ద ఉంది. కచ్చితంగా నియోజకవర్గంలో ప్రజలకు ఉపయోగపడే పనులన్నీ చేసి, ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా అధికారంలోకి వచ్చి తీరుతుంది. కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక పెద్ద ఎత్తున్న నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా.

ప్రశ్న: టీడీపీ ఆరోపణలపై ?

జవాబు: ఓడిపోతామన్న భయంతో ప్రత్యర్థులు అబద్ధాలు, తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. కేవలం ఓట్లు దండుకోవడానికి మాత్రమే ప్రజలను మభ్యపెడుతున్నారు. మాయమాటలు చెబుతున్నారు. ప్రజలు కూడా అవి డమ్మీ అని తెలుసుకుంటున్నారు. భూమి పేరుతో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కానీ వీటిని ప్రజలు నమ్మేపరిస్థితుల్లో లేరు.

ప్రశ్న: ప్రజలకు ఏం చెప్పాలనుకుంటున్నారు..?

జవాబు: నేను స్థానికుడిని. 10 ఏళ్ల అనుభవం ఉంది. ఇక్కడి ప్రజల అవసరాలు, కష్టాలు తెలుసు. వాటిని తుడిచే కార్యక్రమానికే తన తొలిప్రాధాన్యత. ఇచ్చిన మాటను కచ్చితంగా నెరవేర్చి చూపుతాను. ప్రజా నాయకుడిగా సేవచేస్తా. ప్రజల నన్ను ఆదరించండి..గెలిపించండి. అందుబాటులో ఉంటూ..పూతలపట్టును మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తాను.

జగనన్న పాలనలోనే పేదల అభ్యున్నతి



ముదిగోళంలో సునీల్‌కుమార్ ప్రచారం

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్

ఐరాల: జగనన్న పాలనలోనే పేదల అభ్యున్నతని పూతలపట్టు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ అన్నారు. ముదిగోళం, పాతపాళ్యం గుండ్లపల్లె, వేదగిరివారిపల్లె పంచాయతీల్లో గురువారం ఆయన ప్రచారం నిర్వహించారు. సునీల్‌కుమార్‌కు నేతలు, గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. ఆయన ఇంటింటికీ వెళ్లి మే 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా తనను, చిత్తూరు ఎంపీగా రెడ్డెప్పను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఇంటింటికీ జగనన్న సంక్షేమ పథకాలు అందించారన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మళ్లీ సీఎం చేసుకోవాలన్నారు. ప్రజల్లో జగనన్నకు పెరుగుతున్న ఆదరణ చూసి దుష్టచతుష్టం ఓర్వలేక పోతోందన్నారు. చంద్రబాబు బూటకపు హామీలను నమ్మొద్దన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లలితకుమారి, మహిళ, శిశు సంక్షేమ శాఖ రాయలసీమ రీజినల్ చైర్‌పర్సన్ శైలజాచరణ్‌రెడ్డి, కాణిపాకం ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ సుచిత్ర, ఎంపీటీసీ సభ్యుడు లోకేశ్వర్‌రెడ్డి, మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఢిల్లీప్రతాప్, నేతలు ముదిగోళం సురేంద్రనాథ్‌రెడ్డి, జగ్ననాథరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మల్లికార్జున, హవీష్‌రెడ్డి, హరీష్‌రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీతో ముస్లిం రిజర్వేషన్లకు ముప్పు



సమావేశంలో మాట్లాడుతున్న నేతలు

సదుం: బీజేపీతో ముస్లిం రిజర్వేషన్లకు ముప్పు అని మండల అంజుమన్ కమిటీ సభ్యులు విమర్శించారు. మండల కేంద్రంలో గురువారం వారు మాట్లాడారు. దివంగత నేత వైఎస్సార్ మైనార్టీలకు కల్పించిన 4 శాతం రిజర్వేషన్‌తో పలు కుటుంబాలకు మేలు చేకూరిందన్నారు. ప్రస్తుతం ఆ రిజర్వేషన్లను బీజేపీ కూటమి తొలగించే ప్రయత్నంలో ఉందని, దీని ద్వారా నష్టం చేకూరుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కూటమిలో సభ్యులైన బీజే పీ, టీడీపీ, జనసేన అభ్యర్థులకు ఎక్కడా మద్దతు పలకరాదని చెప్పారు. ముస్లింల అభివృద్ధి కోసం ఈనెల 13న జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ పుంగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రసూల్ సాహెబ్, ఖాజాపీర్, సయ్యద్ బాషా, కాలేషా, ఇబ్రుద్దీన్, మస్తాన్, మహ్మదాలి, షబ్బీర్, అంజాద్, సయ్యద్ బాషా, మునాఫ్, రేగల్ రోడ్డు మస్తాన్ పాల్గొన్నారు.

సునీల్, రెడ్డెప్పను గెలిపించండి



పెరుమాళ్లపల్లెలో లలితకుమారి ప్రచారం

బంగారుపాళెం: వైఎస్సార్‌సీపీ పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్, చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి రెడ్డెప్పను ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే లలితకుమారి ఓటర్లను అభ్యర్థించారు. గురువారం ఆమె పెరుమాళ్లపల్లె, దళితవాడ, గడ్డంవారిపల్లె, ఎస్టీకాలనీలో ప్రచారం చేశారు. ఎంపీపీ అమరావతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ హేమచంద్రారెడ్డి, పాల్గొన్నారు.

తవణంపల్లెలో..

తవణంపల్లె: తవణంపల్లెలో వైఎస్సార్‌సీపీ నేతలు ప్రచారం నిర్వహించారు. పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్, ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. పూతలపట్టు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి జి.ప్రకాష్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు హరిరెడ్డి, ఎంపీపీ సుందర్‌రాయల్‌రెడ్డి, జెడ్పీటీసీ భారతి, నేతలు గాంధీబాబు, సురేష్‌బాబురెడ్డి, రమణారెడ్డి, పరమేశ్వరరెడ్డి, శరత్‌రెడ్డి, రవిరెడ్డి, భాస్కర్‌నాయుడు, ప్రకాష్ బాబురెడ్డి, సుకేష్‌రెడ్డి, సిద్ధారెడ్డి, దామోదరం, రంజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం



పుంగనూరులో శ్రీనాథరెడ్డి, అలీమ్‌బాషా ప్రచారం



పుంగనూరులో కౌన్సిలర్ అర్షద్‌అలి

పుంగనూరు: ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ అభ్యర్థి వెంకటమిథున్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుని జగనన్న మళ్లీ సీఎం చేసుకుందామని పట్టణంలోని తూర్పుమొగశాలలో నేత శ్రీనాథరెడ్డి, మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, ప్రభు, రమణ ప్రచారం చేశారు. సింగిరిగుంట, ఆరడిగుంట గ్రామాల్లో ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ అంజప్ప ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు. భీమగానిపల్లె, కుమ్మరనత్తం పంచాయతీలో పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, సుబ్బన్న యాదవ్, తేజ ప్రచారం చేశారు. బండ్లపల్లెలో బోయకొండ కమిటీ చైర్మన్ నాగరాజారెడ్డి, సర్పంచ్ సునీత, సుబ్బిరెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కౌన్సిలర్ అర్షద్‌అలి నాగపాళెంలో ప్రచారం చేశారు. కౌన్సిలర్ మనోహర్, పీఆర్‌ఆర్ వారియర్స్ డాక్టర్లు శరణ్, శివ నక్కబండలో ప్రచారం నిర్వహించారు. మటన్ వ్యాపారులు, దళిత నాయకులు అస్లాంమురాధి, రాజు కలిసి అంబేద్కర్ సర్కిల్‌లో ర్యాలీ నిర్వహించారు. బలిజ సంఘ నాయకులు నానబాల గణేష్, మణి, త్యాగరాజు, రాయల జగదీష్, తుంగా మంజునాథ్ , ప్రభాకర్, నటరాజ, మణి, రవి, గోపి ప్రచారం చేశారు. ఎంబీటీ రోడ్డులో ముస్లిం నాయకురాలు రహ్మత్‌జాన్, ముబినా, షాతాజ్, ఆయిషా, జరీన్‌తాజ్ ఇంటింటా ఈవీఎంలపై అవగాహన కల్పించారు.

పులిచెర్లలో..

పులిచెర్ల(కల్లూరు): మంగళంపేటలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని జేసీఎస్ కన్వీనర్ ముర్వత్‌బాషా, నాగరాజప్రసాద్, సర్పంచ్ మధు, లక్ష్మీపతి, జాఫర్ హుస్సేన్, శ్రీనివాసులు రెడ్డి, కలాం, మునిరాజా ప్రచారం నిర్వహించారు.




భీమగానిపల్లెలో వెంకటరెడ్డి యాదవ్



పుంగనూరులో ఎంపీపీ భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ అంజప్ప

మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ



కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

చిత్తూరు రూరల్(కాణిపాకం): చిత్తూరు నగరంలోని గురువారం జోయలూకాస్ ఆధ్వర్యంలో ఉచితంగా 25 మందికి కుట్టుమిషన్లు వితరణ చేశారు. డామియన్ కాన్వెంట్, జోయలూకాస్ ఫౌండేషన్ కలిసి సీఎంఎస్ఎస్ఎస్ సహకారంతో 6నెలల పాటు టైలరింగ్‌పై ఉచితంగా శిక్షణ ఇచ్చారు. సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. మహిళ ఆర్థికాభివృద్ధి కోసం జోయలూకాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టైలరింగ్‌పై శిక్షణ ఇస్తున్నామని మేనేజర్ సనీష్ తెలిపారు. సీఎంఎస్ఎస్ఎస్ డైరెక్టర్ మనోహర్, మేరీస్, మేరి పాల్గొన్నారు.

కౌంటింగ్ కేంద్రం పరిశీలన

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా కేంద్రానికి సమీపంలో ఏర్పాటు చేస్తున్న ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని చిత్తూరు అసెంబ్లీ ఆర్‌ఓ శ్రీనివాసులు పరిశీలించారు. ఆ కేంద్రంలో ఏర్పాట్లను ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్‌ఓ మాట్లాడుతూ ఎస్వీ సెట్‌లో ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ కేంద్రం, ఈవీఎంల స్ట్రాంగ్ రూంల భద్రతకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఎలాంటి పొరబాట్లు జరగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్‌ఓ అరుణ, పలువురు అధికారులు పాల్గొన్నారు.



సిబ్బందికి సూచనలిస్తున్న ఆర్‌ఓ శ్రీనివాసులు

100 మీటర్లలోపు మాత్రమే ఉండాలి

- పోలింగ్ కేంద్రాల వద్ద గుంపులు ఉండకూడదు
- సమావేశంలో చిత్తూరు అసెంబ్లీ ఆర్‌ఓ శ్రీనివాసులు వెల్లడి

చిత్తూరు కలెక్టరేట్ : పోలింగ్ జరిగే రోజున పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల లోపు ఓటర్లు మినహా ఇతర వ్యక్తులెవరూ ఉండకూడదని చిత్తూరు అసెంబ్లీ ఆర్‌ఓ శ్రీనివాసులు అన్నారు. పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఎన్నికల ఏర్పాట్లపై బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ప్రతి పోలింగ్ కేంద్రంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. వసతులు పక్కాగా ఉండాలన్నారు. ఏవైనా ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. వెబ్‌కాస్టింగ్ ప్రక్రియపై బీఎల్‌ఓలకు శిక్షణ ఇచ్చామని వివరించారు. నియోజకవర్గ పరిధిలో 60 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 11, 12 తేదీల్లో ఓటర్లకు ఓటు హక్కు వినియోగంపై టామ్‌టామ్ లేదా మైక్ ద్వారా అవగాహన కల్పించాలన్నారు. ఈ నెల 13వ తేదీన ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో ఏఆర్‌ఓలు అరుణ, శ్రీనివాసులు, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చిత్తూరు ఆర్‌ఓ శ్రీనివాసులు

అభివృద్ధికి మారుపేరు.. పుంగనూరు!





పుంగనూరులో టిడ్కో గృహ సముదాయం

జగనన్న పాలనలో పుంగనూరులో పెనుమార్పులు

- పట్టణాలుగా జగనన్న కాలనీలు
- రూ.6 కోట్లతో సోలార్ ప్రాజెక్టు
- బైపాస్ రోడ్ల ఏర్పాటు

పుంగనూరు: ముప్ఫై ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని పుంగనూరులో ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధిలో పరుగులు తీస్తోంది. మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి సొంత నియోజకవర్గంలో జగనన్న కాలనీలు, టిడ్కో గృహాలు అత్యంత సుందరంగా నిర్మించడంతో కాలనీలు పట్టణాలుగా మారిపోయాయి. ఇప్పటివరకు 12,196 మంది లబ్ధిదారులకు జగనన్న కాలనీలలో పక్కాగృహాలు మంజూరు చేశారు. అలాగే 1,536 మందికి టిడ్కో గృహాలు అందజేశారు. గుడిసెల్లో నివాసం ఉన్న పేద ప్రజలు పక్కా భవనాల్లోకి నివాసం మారడంతో వారి ఆనందాలకు హద్దులు లేవు.

నిర్మాణాలు...

ప్రభుత్వం విలువైన భూమిని సేకరించి అర్హులైన పేదలందరికి ఒకటిన్నర సెంటు భూమిని కేటాయించింది. వీరికి ఇంటి నిర్మాణాలకు రూ.1.80 లక్షలు మంజూరు చేశారు. లబ్ధిదారులకు అవసరమైన ఇసుక, సిమెంటు, స్టీలు పంపిణీ చేశారు. అలాగే కాలనీలలో రోడ్లు, విద్యుత్ దీపాలు, ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మించి, పైపులైన్లు ఏర్పాటు చేశారు.

అభివృద్ధి పరుగులు...

పుంగనూరు పట్టణం విస్తరించేందుకు వీలుగా భీమగానిపల్లె నుంచి అరబిక్ కళాశాల వరకు 7 కిలో మీటర్ల బైపాస్ రోడ్డును రూ.256 కోట్లతో ఏర్పాటు చేసి, పట్టణ ట్రాఫిక్‌ను తగ్గించారు. అలాగే రూ.52 కోట్లతో పట్టణంలోని ఎంబీటీ రోడ్డును విస్తరించి, ఎల్‌ఈడీ దీపాలు ఏర్పాటు చేసి, సుందర పట్టణంగా ఏర్పాటు చేశారు. ప్రజల మానసికఉల్లాసం కోసం రూ.3 కోట్లతో 6 పార్కులను ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీలో విద్యుత్‌ను ఆదా చేసేందుకు రూ.6 కోట్లతో సోలార్ ప్రాజెక్టు నిర్మించారు. ముప్ఫై ఏళ్లుగా ప్రారంభానికి నోచుకోని ఆర్టీసీ డిపోను ప్రారంభించారు. రూ.4 కోట్లతో పట్టణంలో మినీ బైపాస్‌రోడ్డు ఏర్పాటు చేశారు. ప్రజలకు తాగునీరు–సాగునీరు అందించేందుకు రూ.1,200 కోట్లతో నేతిగుట్లపల్లె, అవులపల్లెలో మూడన్నర టీఎంసీల నీటిని నిల్వ చేసే రిజర్వాయర్ల నిర్మాణాలు చేశారు. రూ.120 కోట్లతో 29 విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేశారు. వాటర్‌గ్రిడ్ పథకం క్రింద ఇంటింటికీ కొళాయిల ద్వారా మంచినీటిని సరఫరా చేసే కార్యక్రమం చేశారు. జలజీవన్ మిషన్ క్రింద రూ.60 కోట్లతో 270 ఓవర్ హెడ్ ట్యాంకులను నిర్మించారు. కర్ణాటక సరిహద్దులో గల జాతీయ రహదారిని పుంగనూరు నియోజకవర్గం రొంపిచెర్ల వరకు అనుసంధానం చేశారు.



పుంగనూరు పట్టణ బైపాస్ రోడ్డు



పుంగనూరులో సోలార్ ప్రాజెక్టు